క్లుప్తంగా

కిశోర్‌కుమార్‌కు డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న కిశోర్‌కుమార్

నల్లగొండ టౌన్: నల్లగొండకు చెందిన ఆర్మ్‌డు రిజర్వుడు ఇన్‌స్పెక్టర్ పల్లె కిశోర్‌కుమార్‌కు న్యూఢిల్లీలోని గ్లోబల్ ఉమెన్ పీస్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆదివారం తమిళనాడులోని ఊటీలో జరిగిన కార్యక్రమంలో కిశోర్‌కుమార్‌కు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ కె.వెంకటేశన్, డాక్టర్ జయా మహేష్, రిటైర్డు అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ రామచంద్రలు డాక్టరేట్ అందజేశారు. కిశోర్‌కుమార్ చేసిన సామాజిక సేవా కార్యక్రమాలతోపాటు కరోనా సమయంలో కరోనాతో మృతి చెందిన వారికి అంత్యక్రియలు నిర్వహించడం, కళారంగానికి చేస్తున్న సేవలకు గుర్తింపుగా యూనివర్సిటీ డాక్టరేట్‌ను అందజేసింది. కార్యక్రమంలో డాక్టర్ పి.మాన్యువల్, డాక్టర్ అరిఫ్‌ఉద్దీన్, ఆర్.గణేశ్, సుకుమార్, రామకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


నగదు అందజేస్తున్న నాయకులు

మునుగోడు: మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన గోలి రాములు శనివారం మృతి చెందాడు. ఆయన అంత్యక్రియల నిమిత్తం చండూరు మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ రూ.10వేల ఆర్థికసాయం పంపగా ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పందుల అంజయ్య, కంభంపాటి సైదులు, బొల్గూరి సాలయ్య, మునుగోటి యాదగిరి, సయ్యద్ ముఖ్తార్ పాషా, బొడ్డుపల్లి నగేష్, దోటి గణేశ్, కొంపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షురాలిగా షేక్ ఇస్రాబీ బేగం


నియామక పత్రం అందుకుంటున్న ఇస్రాబీ

నాంపల్లి : కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా నాంపల్లి మండల కేంద్రానికి చెందిన షేక్ ఇస్రాబీ బేగం రెండోసారి నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షురాలు మాధవి ఆదివారం ఇస్రాబీ బేగంకు నియామక పత్రం అందజేశారు.

15న కనకదుర్గ ఆలయ వార్షికోత్సవం

చిట్యాల: పట్టణంలోని శ్రీకనకదుర్గ ఆలయ 22వ వార్షికోత్సవం ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆలయ వార్షికోత్సవ ప్రచార కరపత్రాలను ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ ఆలయ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్లు గంజి వెంకటేశం, వనమా నిఖిల్‌కుమార్, రుద్రారపు లింగయ్య, నాయకులు బొబ్బలి రాంరెడ్డి, కర్నాటి లింగస్వామి పాల్గొన్నారు.

నేడు ఆలయం వద్ద వేలం పాటలు

కనగల్ : మండల పరిధిలోని దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవస్థానం వద్ద సోమవారం టెండర్ కం బహిరంగ వేలం పాటలను నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ జల్లేపల్లి జయరామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తలనీలాల సేకరణ హక్కులకు గాను రూ.మూడు లక్షలు, వాహనాలకు బొట్టు పెట్టుకునే హక్కులకు రూ.రెండు లక్షలు, కొబ్బరి చిప్పల సేకరణకు రూ.లక్ష చీరలు–వడిబియ్యం సేకరించుకొను హక్కులకు గాను రూ.లక్ష ఏదైనా జాతీయ బ్యాంకులో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నల్లగొండ, రామగిరి బ్రాంచ్‌లో చెల్లుబాటు అయ్యేలా డీడీ తీసి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వేలంలో పాల్గొనాలన్నారు.

తప్పుడు కేసులు పెడితే సహించం

చండూరు : బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడితే సహించేది లేదని బీఆర్‌ఎస్ లీగల్ సెల్ నియోజకవర్గ కన్వీనర్ బరిగెల నగేష్ అన్నారు. చండూరులో లీగల్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు లీగల్ సెల్ అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఇరిగి రామన్న, ఇరిగి రామకృష్ణ, శంకరాచారి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కంటి సమస్యలకు చెక్ !

- రాష్ట్రంలోనే ప్రథమంగా కనగల్ పీహెచ్‌సీలో గ్లాకోమా కేంద్రం ఏర్పాటు
- 40 సంవత్సరాలు దాటినవారు పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ల సూచన


కనగల్ పీహెచ్‌సీలో గ్లాకోమా పరీక్ష చేయించుకుంటున్న మంత్రి కోమటిరెడ్డి (ఫైల్)


కనగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

కనగల్ : గ్లాకోమా అనేది ఒక సాధారణ కంటి వ్యాధి. సరైన కంటి పరీక్షలు చేసే పరికరాలు లేకపోవడం, ఈ వ్యాధిపై ప్రజలకు అవగాహన లేకపోవడంతో చాలామంది కంటిచూపు కోల్పోతున్నారు. 40 సంవత్సరాలు దాటిన వారిలో గ్లాకోమా సమస్య తీవ్రంగా ఉంటుంది. అయితే మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి చొరవతో రాష్ట్రంలో మొదటగా కనగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 5న గ్లాకోమా కంటి పరీక్ష కేంద్రం ప్రారంభించారు. ఈ మిషన్ పరికరాలను ఇతర దేశాల నుంచి తెప్పించారు.

గ్లాకోమా ఎందుకు వస్తుంది..

గ్లాకోమా అనేది సాధారణ కంటి వ్యాధి. ఇది ఆప్టిక్ నరాల దెబ్బతినడానికి దారి తీస్తుంది. కళ్ల నుంచి మెదడుకు సమాచారాన్ని చేరవేసే ఆప్టిక్ నరాలు దెబ్బతినడం వల్ల దృష్టిలోపం ఏర్పడుతుంది. సరిగ్గా చికిత్స చేయకపోతే దృష్టిలోపం తాత్కాలికంగా లేదా శాశ్వతంగా ఉండవచ్చు.

ముందుగా గుర్తించడమే పరిష్కారం..

గ్లాకోమాను ప్రారంభ దశలో గుర్తించడం చాలా కష్టం. గ్లాకోమా పెరిగి కంటిచూపుపై ప్రభావం చూపించేంత వరకు బయటపడదు. దీనికి ఏకైక పరిష్కారం ముందుగా గుర్తించడమే. అందుకు గాను ప్రతి ఒక్కరూ 6 నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

మంత్రి కోమటిరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సహకారంతో...

మహీంద్రా యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ లైఫ్ సైన్స్ విభాగంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై అధ్యయనం చేస్తున్న డా.బిపిన్.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని సంప్రదించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్లాకోమా సమస్య రోజురోజుకు పెరిగిపోతోందని, సమస్యను గుర్తించి గ్రామీణులకు అండగా నిలిచేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్రికి చెప్పారు. స్పందించిన మంత్రి కోమటిరెడ్డి.. కలెక్టర్ ఇలా త్రిపాఠి దృష్టికి తీసుకెళ్లారు. తన సొంత నియోజకవర్గంలో రూ.కోటి 60 లక్షల వ్యయంతో కనగల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్లాకోమా కేంద్రం చేద్దామని సూచించారు. కంటి పరీక్షలకు కావాల్సిన పరికరాలను ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా మంత్రి అందించారు. కనగల్ మండలంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఆ తర్వాత జిల్లా మొత్తం విస్తరించాలని మంత్రి ప్రణాళికలు సిద్ధం చేశారు. కంటి జబ్బులతో ఎవరూ ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేస్తున్న కృషికి కనగల్ మండలంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి


కనగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్లాకోమా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ఈ నెల 22, 29న ఆప్తమాలాజిస్ట్ హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ సుపర్ణ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేయనున్నారు. ఈ నెల 22న 100మందికి, 29న 100మందికి ముందస్తుగా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఈ పరీక్షలు చేయనున్నాం.

– రామకృష్ణ, కనగల్ పీహెచ్‌సీ డాక్టర్

సాగు నీరు అందించడమే లక్ష్యం

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి


నాంపల్లిలో కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు: ఎలాంటి సాగు నీటి వనరులు లేని మునుగోడుకు సాగునీరు అందించేందుకు శాయశక్తులా కృషిచేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బి వెల్లంల ఉదయ సముద్రం నుంచి ఎమ్మెల్యే తన సొంత డబ్బులు రూ.10 లక్షలు ఖర్చుచేసి కిలోమీటరు వరకు ఇటీవల కాల్వ తవ్వించారు. మునుగోడు మండలంలోని పులిపలుపుల గ్రామ చెరువులోకి కృష్ణా జలాలు పారుతుండడంతో ఆదివారం ఎమ్మెల్యే జల పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో నీటిపారుదల శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మునుగోడులోని చెరువులు, కుంటలు నింపేందుకు ఏర్పాటు చేస్తానన్నారు. అనంతరం ద్విచక్ర వాహనంపై చెరువు చుట్టూ తిరిగి పరిశీలించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, నాయకులు మాదగోని రాజేష్ గౌడ్, గోపగోని పాపయ్య గౌడ్, చెన్నారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలి

ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మునుగోడు మండలంలోని కిష్టాపురంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం భక్తులకు ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ వేడుకల్లో మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్ నందిపాటి రాధారమేష్, బోయ సురేష్ పాల్గొన్నారు.

కంటి సమస్యలు లేకుండా చేస్తా

నాంపల్లి : మునుగోడు నియోజకవర్గంలోని ప్రజలకు కంటికి సంబంధించిన సమస్యలు లేకుండా చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆస్పత్రి, ప్రినిక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తానని తెలిపారు. సమస్య తీవ్రంగా ఉన్న వారికి కంటి ఆపరేషన్‌కు డాక్టర్లు రెఫర్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి, పీఏసీసీ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎరెడ్ల రఘుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, పానగంటి వెంకటయ్య, పెద్దిరెడ్డి రాజు, గజ్జల శివారెడ్డి, శీలం జగన్‌మోహన్ రెడ్డి, కుంభం కృష్ణారెడ్డి, చాందుపాష, నారాయణరెడ్డి, దుర్గయ్య, కొండల్ పాల్గొన్నారు.


మునుగోడు : నీటిలో పూలు చల్లుతున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

- ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి


ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

శాలిగౌరారం: గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ కంటి హాస్పిటల్ నేతృత్వంలో శాలిగౌరారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని ఎంపీ ప్రారంభించి మాట్లాడారు. శాలిగౌరారం తన సొంత గ్రామం కావడంతో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి మోడల్ మండలంగా తీర్చిదిద్దేందుకు శ్రమిస్తానన్నారు. కార్యక్రమంలో సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే, సూర్యాపేట లయన్స్ కంటి హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్, శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నరిగె నర్సింహ, సింగిల్ విండో వైస్ చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి గూని వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, లయన్స్ క్లబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉప్పల రాజేంద్రప్రసాద్, క్లబ్ రీజియన్ చైర్మన్ గుడిపూడి వెంకటేశ్వరరావు, జోన్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ చాడ రమేశ్‌చందర్‌రెడ్డి, పాస్ట్ జోన్ చైర్మన్లు ఎర్ర శంభులింగారెడ్డి, దేవరశెట్టి శ్రీనివాస్, స్థానిక క్లబ్ అధ్యక్షుడు డెంకెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

‘కాంగ్రెస్‌తోనే చేనేత కార్మికుల ఆర్థిక అభివృద్ధి’

మునుగోడు : కాంగ్రెస్ పాలనలోనే చేనేత కార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత అన్నారు. ఆదివారం ఆయన మునుగోడులో సాక్షితో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి 17వ ఆల్ ఇండియా పద్మశాలి మహాసభలో పాల్గొని చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. బీఆర్‌ఎస్ పాలనలో కనీసం బతుకమ్మ చీరలను కూడా నేత కార్మికులతో నేయించలేదని ఆరోపించారు.

కుల వృత్తిదారుల సంక్షేమానికి కృషి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల: కుల వృత్తిదారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం చిట్యాల మున్సిపాలిటీ కుల వృత్తిదారుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కుల వృత్తిదారులు ఐక్యంగా ఉండాలని సూచించారు. అనంతరం కుల వృత్తిదారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పోకల రమేష్, కార్యనిర్వాహక అధ్యక్షులుగా అమరోజు వెంకటేశం, సిలివేరు శేఖర్, ఉపాధ్యక్షులుగా సిలివేరు అంజయ్య, దామనూరి సైదులు, ప్రధాన కార్యదర్శిగా సిలివేరు యాదగిరి, కార్యదర్శులుగా జిట్ట స్వామి, చిన్నపాక నాగరాజు, కోశాధికారిగా జిట్ట రాజయ్య, సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడిగా నాగిళ్ళ లక్ష్మణ్‌రావు, గౌరవాధ్యక్షుడిగా దౌలతాబాద్ వాసుదేవశర్మ, గౌరవ సలహాదారులుగా ఎద్దుల పురి కృష్ణలతోపాటు మరికొందరు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పగిడిపాటి లక్ష్మీనర్సింహ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ బోడ స్వామి, మారగోని ఆంజనేయులు, బట్టు అయిలేష్, బొబ్బలి రాంరెడ్డి, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఎం ఇంటింటి సర్వే


నకిరేకల్ : చీమలగడ్డలో సర్వే చేస్తున్న నాయకులు


నార్కట్‌పల్లి : సర్వే నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

నకిరేకల్ : ప్రజా సమస్యల పోరుబాట యాత్రలో భాగంగా నకిరేకల్ పట్టణంలోని చీమలగడ్డలో ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమం చేపట్టారు. సీపీఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు వంటెపాక కృష్ణ, ఏర్పుల తాజేశ్వర్, నాగార్జున, జమదగ్ని, సైదమ్మ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం

చిట్యాల: ప్రజా సమస్యలను పరిష్కరించడంతోపాటు హామీలు అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని సీపీఎం మండల కమిటీ సభ్యుడు పంది నరేష్ విమర్శించారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన సమస్యల సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా ఎలికట్టె గ్రామంలో సర్వేలో సీపీఎం మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆ గ్రామ మూడో శాఖ కార్యదర్శి సుర్కంటి మోహన్‌రెడ్డి,సాంబయ్య, దేశగోని లింగస్వామి, సాయికిరణ్, కృష్ణారెడ్డి, సైదులు పాల్గొన్నారు.

సర్వీసు రోడ్డును త్వరగా పూర్తి చేయాలి

నార్కట్‌పల్లి : మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో సర్వీసు రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఎల్లారెడ్డిగూడెంలో సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కుమ్మరి శంకర్, దండు రవి, బొల్లేద్దు సైదులు, బొడ్డుపల్లి శంకరయ్య, కత్తుల రవి, ముత్యాలు, లింగయ్య తదితరులున్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి


ట్యాంకర్ ద్వారా నీటిని పట్టుకుంటున్న కస్తాల గ్రామస్తులు

చండూరు : మండలంలోని కస్తాల గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం కస్తాల గ్రామంలో సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు మంచినీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారని అన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఒక్కో ట్యాంకర్ నీటిని రూ.800 నుంచి రూ.వెయ్యి వరకు కొనుగోలు చేస్తున్నామని ఆవేదన వెలిబుచ్చారు. పైపులైన్ పగిలి సుమారు వారం రోజులు కావొస్తున్నా అధికారులు ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. గ్రామంలో తాగునీటి సమస్యతోపాటు సాగునీటి సమస్య ఉందన్నారు. పొట్టకొచ్చిన వరి పంటకు నీరు లేకపోవడంతో ట్యాంకర్ల ద్వారా తెప్పించుకుని పంటను కాపాడుకుంటున్నామని అన్నారు. గ్రామంలోని మాధవరావు చెరువులో ఉన్న బోరును రిపేర్ చేస్తే తాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారమవుతుందని ఆ గ్రామ ప్రజలు సీపీఎం సర్వే బృందానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, ఈరటి వెంకటయ్య, వెంకటేశం, గ్రామస్తులు సరిపల్లి రమేష్, అనిమల్ల వెంకటేష్, రాములు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణ మహోత్సవం


చిట్యాల: శ్రీ తిరుమలనాథస్వామి కల్యాణోత్సవం


చిట్యాల: పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో శ్రీ భూసమేత తిరుమలనాథ స్వామి కల్యాణోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయం నుంచి ఉత్సవ విగ్రహాలను కల్యాణ మండపం వద్దకు పల్లకీలో భక్తులు తీసుకువచ్చారు. అనంతరం ఆలయ అర్చకుడు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ కల్యాణోత్సవం నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. కల్యాణోత్సవంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కనగల్ : మండల పరిధిలోని రేగట్టె గ్రామంలో శ్రీ భవాని శంకరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి స్వామి వారి కల్యాణం వైభవంగా జరిగింది. స్వామివారికి కమిటీ సభ్యులు పట్టువస్త్రాలు, తలంబ్రాలు అందజేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు. భక్తులు ఒడిబియ్యం పోసి కట్నాలు సమర్పించారు. సోమవారం స్వామివారి రథోత్సవం, రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు, మంగళవారం అగ్నిగుండాలు, గ్రామ కళాకారులతో భాగవత వీధి నాటకాలు వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేడుకల్లో చంద్రమౌళి, అంజయ్య, కర్నాటి శ్రీనివాస్, భారత వెంకటేశం, కడారి కృష్ణయ్య, ఎర్రోళ్ల సంజీవ, పాలకూరి వెంకటేశం, కొప్పుల సత్యనారాయణ, ఎర్రోళ్ల యలయ్య, రావుల వెంకన్న, సతీష్‌గౌడ్, వెంకన్న, నాగరాజు, శ్రీను, వెంకటేశం, శంకర్ పాల్గొన్నారు.


కనగల్ : రేగట్టె గ్రామంలో భవాని శంకరస్వామి కల్యాణానికి హాజరైన భక్తులు

పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి



మాట్లాడుతున్న బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ అర్బన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా పథకాన్ని ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఎర్రబోతు పద్మ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల మహాసభలో ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాన్ని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలన్నారు. రైతులు వరినాట్లు పెట్టినప్పటికి వాతావరణం అనుకూలించడం లేదన్నారు. ఈ నెల 18న దేవరకొండ నియోజకవర్గంలోని చింతపల్లిలో రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి పశ్య పద్మ, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉజ్జిని యాదగిరిరావు హాజరవుతున్నారని అన్నారు. మహాసభలో గువ్వల వెంకటయ్య, కట్ట ఇద్దయ్య, బంటు బుచ్చయ్య, బంటు రాజేశ్వరీ, మట్టయ్య, దుర్గమ్మ, షమీం, కృష్ణయ్య, అంజమ్మ, సైదమ్మ, సీలమ్మ, రాములు తదితరులున్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని విద్యానగర్‌కాలనీలో ఆదివారం పేద ముస్లింలకు ప్రముఖ వ్యాపారవేత్త చిన్ని శ్రీనివాస్ సహకారంతో హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాపారవేత్త ఆర్థిక సహకారంతో పేద ముస్లింలకు ఈ రంజాన్ కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు.

శ్రీ సీతారాములకు ఒడిబియ్యం

నకిరేకల్ : మన అమ్మ –మన సారె కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ పట్టణంలోని మార్కెట్ రోడ్డులో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల వారికి ఒడి బియ్యం పోసే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో శ్రీకనకదుర్గ, ఆంజనేయస్వామి ఆలయాల చైర్మన్లు బ్రహ్మదేవర పద్మావతి, పైళ్ల శశిధర్‌రెడ్డి, మన అమ్మ సారె కమిటీ అధ్యక్షురాలు రావిరాల కవిత, ప్రతినిధులు చల్ల రమాదేవి, ముడుదుడ్ల వెంకటలక్ష్మీ, మిర్యాల ప్రభ, యశోద, పందాల వసంత తదితరులు పాల్గొన్నారు.


ఒడి బియ్యం కలుపుతున్న మహిళలు

మిర్యాలగూడ రూరల్ సీఐగా బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న పీఎన్‌డీ ప్రసాద్

మిర్యాలగూడ టౌన్ :మిర్యాలగూడ రూరల్ సీఐగా ఆదివారం పసుపులేటి నాగ దుర్గా ప్రసాద్(పీఎన్‌డీ ప్రసాద్) బాధ్యతలను స్వీకరించారు. మొదటి పోస్టింగ్ వాడపల్లి కాగా ఆ తరువాత కట్టంగూర్, నల్లగొండ వన్ టౌన్, చిట్యాల, నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్లలో ఎస్‌ఐగా పని చేశారు. ఆ తరువాత సీఐగా పదోన్నతి పొందిన తరువాత నల్లగొండ టూ టౌన్, శాలి గౌరారం రూరల్, కోదాడ రూరల్ లో పనిచేసి మొగల్‌పురాకు బదిలీ అయ్యారు. ఇక అక్కడి నుంచి బదిలీపై మిర్యాలగూడ రూరల్ సీగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ రూరల్ సర్కిల్ పరిధిలోని వేములపల్లి, మాడుగులపల్లి, మిర్యాలగూడ, అడవిదేవులపల్లి, దామరచర్ల మండలాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయలన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులు సమాచారం ఇవ్వాలని కోరారు. మిర్యాలగూడ రూరల్ –2 ఎస్‌ఐ చల్లా వెంకటేశ్వర్లు, మాడ్గులపల్లి ఎస్‌ఐ కృష్ణయ్య, మిర్యాలగూడ రూరల్–3 ఎస్‌ఐ సైదులు, ఏఎస్‌ఐ ఉమాపతిరావు కలిసి సీఐకి శుభాకాంక్షలు తెలిపారు.